స్వాతి వీక్లీ సీరియల్ నవలల పోటీలో బహుమతి పొందింది.

# నువ్వో సగం నేనో సగం

సింహప్రసాద్



# నువ్వో సగం
# నేనో సగం



## సింహ ప్రసాద్


**శ్రీశ్రీ ప్రచురణలు**

401, మయూరి ఎస్టేట్స్
ఎమ్.ఐ.జి -II - 650
కె.పి.హెచ్.బి. కాలనీ
హైదరాబాద్-500 072.
ఫోన్ - 9849061668
040 - 23157608

Nuvvo Sagam Neno Sagam
By Simha Prasad

e-mail : simhaprasad@ yahoo.com

© రచయిత

ముద్రణ :

ఫిబ్రవరి 2012

రచయిత ముఖచిత్రం : శ్రీ సూర్య & శ్రీ దేవి

వెల : ₹ 100/-

డి.టి.పి & కవర్ డిజైనింగ్ : భువనేశ్వరి

ప్రింటర్స్ : అనుస్వర క్రియేషన్స్
సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్.
ఫోన్ : 9000999183, 9848549158

ప్రతులకు :

అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలలో

మరియు

శ్రీశ్రీ ప్రచురణలు

401, మయూరి ఎస్టేట్స్,

టెంపుల్ బస్టాండు దగ్గర, కె.పి.హెచ్.బి. కాలనీ,

హైదరాబాద్ - 500 072.

సెల్ : 98490 61668

# అంకితం

మా మేనత్త, మావయ్యలు

శ్రీమతి సత్తినీడి వెంకటరత్నం

శ్రీ సత్తినీడి కాకేశ్వరరావు(గుంపద్రు)గార్ల

దివ్యస్మృతికి.......

- గాంధీ



# కృతజ్ఞతాంజలి

ఈ నవలకు సీరియల్ నవలల పోటీలో బహుమతినిచ్చి
27.12.2002 నుండి 25.4.2003 వరకు సీరియల్‌గా
ప్రచురించిన **స్వాతి సపరి వారపత్రిక** సంపాదకులకు
కృతజ్ఞతాభివందనాలు

\- రచయిత



# నువ్వో సగం నేనో సగం

**సింహప్రసాద్**

## అవతారిక

### మధువని :

కాలేజీ ప్రేమల మీదా సినిమా ప్రేమల మీదా నాకు నమ్మకం లేదు. నిజానికి వాటిని ప్రేమలు అనేకన్నా ఆకర్షణ అనో వ్యామోహం అనో అనడం సబబు. పెళ్ళికి ప్రేమ ముఖ్యం కానేకాదు. పెళ్ళి ఒక మంగళప్రదనైన సామాజిక హితైషి. రెండు కుటుంబాలని కలిపే వారధి. ఇద్దరి గుండెచప్పుళ్ళను ఒకటి చేసే సన్నాయిమేళం. మూడు ముళ్ళూ ఏడు అడుగులూ కలిసి పదికాలాల పచ్చని జీవితాన్నిచ్చే అద్భుతమంత్రం పెళ్ళి!

### అభిషేక్ :

పెళ్ళి అనేది ఇద్దరు అపరిచితుల్ని ఒక పంజరంలో బంధించే వ్యవస్థ. అన్ని పెళ్ళిళ్ళూ అలా వుంటాయని కాదు కాని పెద్దలు కుదిర్చిన పెళ్ళంటే అడగడుగునా రాజీపడి ముక్కుతూ మూల్గుతూ తిట్టుకుంటూ తన్నుకుంటూ కలసి వుండటం. ఐ హేటిట్. నా దృష్టిలో ప్రేమపెళ్ళి ఒక్కటే అసలు సిసలు పెళ్ళి. పెద్దవాళ్ళకీ బుద్ధావతారాలకీ ప్రేమంటే తేలికైన భావం వుండి చులకన చేసి మాట్లాడుతుంటారు. నిజానికి ప్రేమంటే రెండు మనస్సుల అపూర్వ సంగమం. రెండు గుండెలు ఒక్కటై పాడే జీవనగీతం!

# ప్రారంభం

గోల్కొండ దగ్గరున్న ఫామ్‌హౌస్ ముందు ఒక శాంట్రో, ఒక మారుతీ జెన్, ఒక జిప్సీ ఆగాయి. వాటిల్లోంచి టీనేజ్ అబ్బాయిలూ, అమ్మాయిలూ దిగారు.

ఫ్యాషన్ పెరేడ్‌కి వచ్చినట్టుగా రకరకాల దుస్తుల్లో వున్నారు.

ఆనందమంతా స్వంతమైనట్టుగా ఊగిపోతున్నారు.

"హాయ్ ఇంద్రా" అంటూ నరేంద్రని చుట్టుముట్టేశారు గాల్స్. "యువర్ ప్లేస్ ఈజ్ నైస్ యార్" అని ఒకరు మెచ్చుకోగా వంతపలికారు మిగతావాళ్ళు.

"అందుకే ఇక్కడ అరేంజ్ చేశాను. మావాడసలు ఓషన్ పార్క్‌లో చేసుకుందామన్నాడు" అన్నాడతడు కాస్త వెనగ్గా నిలబడివున్న అభిషేక్‌ని చూపిస్తూ.

"నువ్వు గ్రేట్, నీ సెలక్షన్ డబుల్ గ్రేట్" అందో మిస్ జీన్స్.

"గ్రేట్‌ల సంగతి తర్వాత ముందు గేటు తీద్దాం రండి ఆనందలోకానికి!" అంటూ వచ్చాడు సునీల్.

"హెూ" అంటూ ఆనందోత్సాహాలతో అందరూ లోపలి కెళ్ళారు. అభిషేక్ అందర్నీ ఆహ్వానిస్తూ గుమ్మంలో నిలబడ్డాడు. అతడ్ని విడీవిడని పెదాలతో విష్ చేసి నరేంద్ర వెంటబడ్డారంతా.

ఆ ఫామ్‌హౌస్ నరేంద్రదే. బంగారు చెంచా నోట్లో పెట్టుకుని పుట్టాడతడు.

అతడి తండ్రి రాజ్యసభ ఎం.పి. చాలా కాంట్రాక్టులూ, స్టార్ హెూటల్సూ వున్నాయి. ముఖ్యమంత్రికి సన్నిహితంగా వుండే వారిలో అత్యంత సన్నిహితుడాయన.

అభిషేక్, సునీల్ ఇద్దరూ కూడా నరేంద్ర క్లోజ్ ఫ్రెండ్స్. మిగతా వాళ్ళంతా ఫ్రెండ్సూ ఫ్రెండ్స్ అని చెప్పుకునే పరిచయస్తులూనూ.

అభిషేక్ స్టేట్ బ్యాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలక్టయ్యాడు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని తన మిత్రులందరికీ చిన్న పార్టీ ఇస్తానన్నాడు.

"సంతోషాన్ని మినిమం పదిమందితో పంచుకోవాలోయ్. ఇలాటివి నీకు తెలీదుగాని నే చేబుతా విను" అంటూ సునీల్ ఆ ప్రపోజల్ని హెూటల్లో గెట్ టు గెదర్‌గా మార్చేడు.

నరేంద్ర రంగ ప్రవేశంచేసి ఫామ్‌హౌస్‌లో బిగ్ బాంగ్‌గా నిర్ణయించాడు.

దాంతో మిగతా ఇద్దరూ తలూపక తప్పలేదు.

అభి పదివేలిచ్చాడంతే. డబ్బు లెక్కలు పట్టించుకోకుండా అన్నీ అంతా నరేంద్రే అరేంజ్ చేశాడు. అఖరికి అతిథుల్ని కూడా అతడే ఆహ్వానించాడు. వాళ్ళంతా నరేంద్ర ఫ్రెండ్సే అవడంలో ఆశ్చర్యం లేదు.

మిత్రుడి కోసం నరేంద్ర పార్టీ ఇస్తున్నాడనుకున్నారంతా. అతడేం చేసినా ఘనంగా వుంటుందని తెలుసు గనుక పిలవటం ఆలస్యం పరుగున వచ్చారు.

"వావ్! ఇది గెస్ట్‌హౌసా మోడ్రన్ బారా?" రీతా నోరెళ్ళ బెట్టేసింది హాలులో చేసిన ఏర్పాట్లు చూసి.

సరిగ్గా అప్పుడు ఝుమ్మంటూ మ్రోగాయి ఒక పక్కగా అరేంజ్ చేసిన సంగీత వాయిద్యాలు.

ఉత్సాహంతో కేరింతలు కొట్టారంతా.

"వెయిట్ వెయిట్..... ఒన్ మినిట్..." అంటూ అభిని తీసుకుని ముందుకు వచ్చాడు నరేంద్ర.

"మీలో చాలా మందికి తెలిసే వుండొచ్చు. అయినా మళ్ళీ చెబుతున్నాను. మీట్ మై ఫ్రెండ్ అభిషేక్. స్టేట్‌బ్యాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలక్టయ్యాడు. సో... ఈ పార్టీ అన్నమాట" అన్నాడు నరేంద్ర.

"లెవెలూ, హాయిటూ తక్కువ గాని వీడూ తక్కువ వాడు కాదు. కమీషనర్‌గారబ్బాయి. భయపడకండి బాయ్స్ అండ్ గాళ్స్. పోలీసు కమీషనర్ కాదు మున్సిపల్ కమీషనర్ మాత్రమే" అన్నాడు సునీల్.

నవ్వులు చిందిస్తూ అభికి కొందరు షేక్ హేండిచ్చారు. కొందరు కళ్ళతో అభినందనలు తెలిపారు. కాని వాళ్ళంతా నరేంద్ర మీద పడి మరీ అభినందనలతో ముంచెత్తారు – చక్కని పార్టీ అరేంజ్ చేసినందుకు!

అభి కించిత్తు ఫీలయ్యాడుగాని ఆ తర్వాత మరిచిపోయాడు.

హఠాత్తుగా లైట్లు ఆరిపోయాయి. రకరకాల ధ్వనులతో గోలచేశారంతా. ఒక్కొక్కటిగా లైట్లు వెలిగాయి. హర్షధ్వానాలు చేశారు. లైట్లు వెలిగినందుక్కాదు మెరుపు తీగలాంటి అమ్మాయి ప్రత్యక్షమైనందుకు!

ఆమె వర్ధమాన గాయకురాలు. చక్కని డాన్సర్. విడుదలైన ఒక్క ఆల్బమ్‌తోనే కుర్రకారుని ఊపేసి ఉర్రూతలూగించి అభిమానులుగా మార్చేసుకుంది.

అతిథులందరూ ఒక్కసారిగా ఆమె మీదకి ఎగబడ్డారు. సరిగ్గా అప్పుడు నరేంద్ర తప్పట్లు కొట్టాడు.

ఆ సంకేతాన్నందుకుని ఆమె హాట్ నెంబర్ అందుకుంది. వాయిద్యఘోష అందర్లోకీ 'కరెంటు' ఎక్కించింది.

కాలూ చెయ్యీ ఆ పైన ఒళ్ళూ ఊపుతూ ఊగుతూ డాన్స్ మొదలెట్టారంతా. సింగర్ మరింత రెచ్చగొట్టింది. ఆటా పాటా జతకట్టి చిందులేశాయి.

నరేంద్ర, సునీల్‌కూడా వాళ్ళలో కలిసిపోయారు. అభిషేక్ మాత్రం చిన్నగా దరువేస్తూ కాస్త ఎడంగా వుండిపోయాడు. అది గమనించింది హర్షిణి. మిగతా వాళ్ళని విడిపించుకుని పాటని హమ్ చేస్తూనే అతడ్ని సమీపించింది.

"హాయ్! అయామ్ హర్షిణి..."

"నైస్‌టు మీట్యూ..."

"ఒంటరిగా వున్నారేం?"

"అహహ ఏం లేదు... డాన్స్ రాదు..."

"చేస్తే వస్తుంది. ఈత రావాలంటే నీటిలోకి దూకాలి తప్ప ఒడ్డునుండి చూస్తే ఎలా వస్తుంది? కమాన్..."

చొరవగా అతడి చేయి పట్టుకుని లాగింది. ఆమె మీద తూలి పడబోయి నిలదొక్కుకున్నాడు. ఆమె నవ్వింది. బదులుగా తనూ నవ్వాడు. ఆమె చేయి వదల్లేదు.

వదిలించుకునే ప్రయత్నం చేయలేదతడు. ఇద్దరూ సంగీతానికనుగుణంగా అడుగులెయ్యసాగారు. టైట్స్‌లోంచి ఆమె అందాలు గుమ్మెత్తిస్తోంటే కంగారుని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

అది గమనించి జాజులు నవ్వినట్లుగా నవ్విందామె.

"గాళ్ ఫ్రెండ్స్ లేరా?"

"ఆ... అహ...వు...వూహూ..."

మళ్ళీ నవ్వింది. ఈ సారి ముగ్ధమోహనంగా నవ్వింది. "నేను ఫ్రెండ్‌ని కాదా?" కవ్వింపుగా అడిగింది.

"య..యస్సెస్..."

"స్టేట్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా సెలక్టయ్యావన్నమాట. శాలరీ ట్వంటీ ఫైవ్‌థౌజండ్ దాకా వుంటుందనుకుంటా"

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2122](http://kinige.com/kbook.php?id=2122)**

* * *

**Read other books of Mr. Simha Prasad @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Simha+Prasad&id=733](http://kinige.com/kbrowse.php?via=author&name=Simha+Prasad&id=733)**